

# దయ్యం

## అంగర వెంకట కృష్ణారావు

మాటకి విలువుందా? అందంటారు పెద్దలు. అలా చెప్పిన పెద్దల్లో ఎందరు మాట నిలబెట్టుకుంటారో...' అనుకుంటూ వార్తాపత్రిక తిరగవేస్తున్నాడు వైకుంఠం.

పత్రికలో శ్రీక - కళ్యాణపురంలో మంగళవారం ఐదోతేది రాత్రి సత్యవాది బైరాగిరావుగారింట్లో దొంగలు పడ్డారు. మూడు వేలు నగదు పోయింది. పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు—'

'డబ్బుతే, డబ్బుతే. డబ్బుతే' అని పరుగెడుతూంది రైలుబండీ. వైకుంఠం కోటు లోపలి జేబు తడుముకున్నాడు. తాళాలు భద్రంగానే వున్నాయి. కాళ్ళతో సూటుకేసు తడిమాడు. దాని వెనకభాగం ముందుకే వుంది. 'ఏం భయం! నేనొక్కడినేనా? వీల్లేదూ' అనుకున్నాడు. అనేక చిన్న సెకెండుక్లాసు పెట్టె. దాంట్లో వైకుంఠం కాక ముగ్గురున్నారు.

'ఎందాకా వెళతారండి?' ప్రశ్నించాడొకరు.

'చిక్కోలు...'

'ఎడంలోపునే చేరుతుంది. తమరో?' రెండో ఆయన్ని అడిగేడు.

'బెరహంపూర్...'

'ఇహనేం గ్రాత్రి పదింటివరకూ మనం వొకళ్ళకొకరు సాయం...' అన్నాడు చిరునవ్వుతో. కాని లోపల భయంగానే వుంది.

'ఏం భయమండీ చిక్కోలులోనో. బెర్హంపూరులోనో యెవరో యెక్కుతారు' రెండో ఆయన.

'కాదామరి మనమేం రిజర్వుచేయించుకున్నామా యీ పెట్టె!' అని తన మాటకు తనే నవ్వుకున్నాడు. కాని అతన్ని భయం పీకుతూంది.

'సత్యవాది బైరాగిరావు గారింట్లోనే దోచుకున్నారూ... కాలం కాలిపోతోంది. కాని రాత్రి పది దాటిన తరువాత యెవరూ పెట్టెలో యెక్కకపోతే — మనమే వొంటరి ప్రయాణంఅన్నమాట...' మాతి బిగించి కనుబొమలు యెగరేశాడు. వాటితో బాటు నాసాలుకూడా యెగిరాయి. సూటుకేసులో బోలెడు డబ్బుంది. బంగారం, వెండీ కూడా...

పంజపడింది. చిక్కోలు వచ్చింది ఆ పెట్టెలోంచి వొకరు దిగిపోయేరు. ఎవ్వరూ యెక్కలేదు. బండి వైకుంఠం గుండెల్లో మూసి కదిలింది పక్క పెట్టెలోకి మారిపోదా మనుకున్నాడు. అందులో జాగాలేదు. అందులో మళయాళీలున్నారు. వాళ్ళు పిల్లా పిచికాతోసహా పెట్టె అంతా ఆక్రమించుకున్నారు.

'అంతా నీతులు చెప్పేవాళ్ళే; మాటకి విలువ కట్టేవాళ్ళే తమదాకా వస్తేగాని తప్పు తెలీదు మాటనిలబెట్టుకోవాలని యెవరికుండదు! కాని నిత్యసత్యవాహనంలో ప్రతి మనిషీ మాట తప్పుతూనే వుంటాడు. అలా కాక అంతా సత్యహరిశ్చంద్రులైతే యీ సృష్టి యేనాడో స్తంభించిపోయేది.

'తికిట తికిట తికిట తికిట...' పరుగెడుతూంది రైలు. చింతకీర్లు కీచుమంటున్నాయి. లోకం దొంగలా నికటి కంబళి కప్పుకుంది. రాక్షసిబొగ్గు రవ్వలూ, మిణుగుర్లూ కలిసిపోయేయి.

వైకుంఠం సజ్జలోంచి కారేజీ తీసేడు.

'రెండు పూరీలు ఫలహారం చెయ్యండి' బరంపురం ఆయనతో అన్నాడు

'ఎందుకండీ. బయల్దేరే ముందు, భోంచేశా. రైల్లో తినే అలవాటు లేదు...'

'తీసుకోండి...అలా అనకండి. మడిగా చేయించినవే' చూశారూ. ఒంటరిగా యేదీ తినలేనండీ—ఇంట్లో గోజా పక్కని ముగ్గురైనా వుంటేగాని తిన్ను.' పూరీలు కూర వేరే ఆకులో పెట్టి అందించేడు.

'మా తాతగారి హయాంలో యీ ప్రాంతాలకి వచ్చాం. వారి తండ్రిగారూ, అంటే మా ముత్తాతగారన్నమాట—చెన్నపట్నంలో వుండేవారు. ఆయన గొప్ప దేశభక్తుడు. గాంధిగారికి కుడిభుజంలా పనిచేశారట. ఆ రోజుల్లో మాయిల్లు సత్రంలా వుండేదట. డబ్బంతా కాంగ్రెసువాళ్ళ కింద మంచినీళ్ళప్రాయంగా ఖర్చు చేశారట. ఆ సేవా పాడుచేశారని అజ్ఞానంకొద్దీ మనం అనుకుంటాం గాని, వాళ్ళు చేసిన పుణ్యమే అనేయివాళ యింత తినగలుగుతున్నాం......'

'నిజమే. తమరేం చేస్తున్నారండీ..?'

'ఆఁ యేదో పేరుకి బంగారం వర్తకం. కాని కిట్టుబడి తక్కువండీ...'

'బిజినెస్ మీద వెడుతున్నారా కలకత్తా...'

వైకుంఠం ఆలోచించేడు. 'ఆఁ యేదో అలాగే అనుకోండి. అనేక పనం. కలకత్తాలో మా చెల్లెలుంది. ఆమెను చూద్దామని. అసలని ముఖ్యం...మా నాయనగారు చాలా కష్టపడ్డారండి, యీ ప్రాంతాలకి వచ్చాకా.

హ్యూలెట్స్ మిక్శ్చర్ ఆహారం తిన్నతరువాత కల్గే

# అజీర్ణము కడుపునొప్పి

చిరముగా నివారించును



వేళలో ఒక బుడ్డీ ఎప్పుడూ వుంచుకోండి.




వేళకు తిండితినకపోవడం, మానసిక ఆందోళన జీర్ణావయవములను నీరసపరచి అజీర్ణమును ఆహారం తిన్నవెంటనే కడుపు నొప్పిని కలిగించును.

హ్యూలెట్స్ మిక్శ్చర్ తిన్న ఆహారమును కరిగించి జీర్ణముచేయుటకు సహకరించును. కడుపులో మంటను పుట్టించే ఆమ్లములనుండి రక్షించి కడుపునొప్పిని అతి శీఘ్రముగా నివారించును.

ప్రపంచమంతటా 80 ఏళ్ల బట్టీ డాక్టర్లు శిఫారసు చేస్తున్నారు.

పిల్లలకు: హ్యూలెట్స్ మిక్శ్చర్ పిల్లల పొట్టకు సంబంధించిన అన్ని జబ్బులకు శ్రేష్టమైన నివారిణి. రెండు మూడు చుక్కలు, వెంటనే ఉపశమించును.

అజీర్ణ విరేచనములకు నల్లమందు కలిసిన హ్యూలెట్స్ మిక్శ్చరును వాడుడు. హ్యూలెట్స్ మిక్శ్చర్ నల్లమందుతోను నల్లమందు లేకుండాను కూడ లభించును.

## హ్యూలెట్స్ మిక్శ్చర్

సి. జె. హ్యూలెట్స్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
88/A నయనియప్ప నాయక్ స్ట్రీటు, మద్రాసు-1

## పూవు మీ అదృష్టం చెప్పగలదు



మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన దర్యాప్తు కుతూహలం నిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయుండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

అప్పుడు చెనింతుండేవాడని. ఏదో ఆ శ్రీయఃపతి దయవల్ల యీనాడు తిరిగి సంసారం సాఫీగా లాగుతున్నా.'

'ఇక్కడ మీకు స్వంతిల్లుందా...?'

వైకుంఠం తిరిగి ఆలోచించేడు.

'మీ రెందులో పని చేస్తున్నారండి?'

'కొంచెం భూవసతి వుంది. స్వయంగా చూసుకుంటున్నా.'

వైకుంఠం కుదుటపడాడు.

'మా యిల్లు నేను స్వయంగా కట్టించానండి. ఎవరో స్నేహితులంటూ వస్తే మొహమాట పెడుతూంటారండీ. అప్పిస్తుంటారు. లేదంటే కోపాలు. మరొ రెండు పూరీలు వొడ్డిస్తా...'

'చాలెండి. కొతుల్లా వున్నాయి పూరీలు.'

'ఇవా? బాగా అన్నారు. మా ముత్తాత గారి హయాంలో...' నీళ్ళు తాగుతూ పొలబారి పుక్కిలి బిక్కిరి అయిపోయి కొట్టుకున్నాడు. రైలు దబదబా దడదడా వెడిపోతూంది. కన్నీళ్ళు మండలతో తుడుచుకున్నాడు. 'చూశారూ, యెలా పొలబారిందో. మనం పెద్దల్ని తల్చుకుంటే వాళ్ళు మన్ని తల్చుకొంటారు... ఏమంటారు...'

అప్పనంగా దొరికిన పూరీలు నోటో కుక్కుకుంటే బరంపురం ఆయనకి నోరు పెకలడం లేదు. ఔనన్నట్టు తలమాత్రం బాగా ఆడించాడు.

'గాంధిగారు మద్రాసు వచ్చినప్పుడల్లా మాముత్తాతగారింట్లో దిగేవారు అది యిల్లు కాదనుకోండి. సత్యం. ఆ కావేటిరంగడి కటాక్షంవల్ల బాగా కలిగున్న రోజులవి. ఆ పూరీలముందు యీ పూరీలు లెక్కా? వొడ్డించనా మరి రెండు—'

'నాకు పూరీలా స్టై పడవండి. వేడి చేస్తాయి.'

'సరే సరే.. ఒస్తారా - అప్పుడు తెగు. నాదసలే జాలిగుండె. కాదనలేను. ఎ కొంపో రాయింపుకునైనా యివ్వాలి. లేదంటే కోపాలు. ఇహ అప్పిస్తే వెంకరంగా, అసలు మాటలా వుండండి. వొడ్డీ యివ్వరండీ, అలా వొపదిళ్ళు మన తంఖాకిందున్నాయి.'

వైకుంఠానికి నోట్లో పూరీలతో మాట సరిగా రావడం లేదు. కళ్ళు పెద్దవి చేశాడు. పట్టెనామాలు బిగుసుకున్నాయి. ఆ బిగుసుకున్న నామాల్లో చాలా సంసారాలు బిగుసుకుపోయేయి. సమయం వచ్చినప్పుడల్లా యింకా బిగిస్తూనే వున్నాడు నామాలు, వైకుంఠం.

బరంపురం వచ్చింది. పూరీలు తిన్న పెద్దమనిషి దిగి వెళిపోయేడు. వైకుంఠం తలుపు దగ్గరనుంచుని ఆశగా యిటూ అటూ చూశాడు. ఎవ్వరూ రాలేదు. చేతిగడియారం పది చూపిస్తూంది. స్టేషనులో దీపాలు స్టేషను దాటాక యెంత చీకటిగా వుందో తెలియ

చేస్తున్నాయి. బండికూసి కదిలింది. వైకుంఠానికి కళ్ళల్లో తిప్పినట్లయింది. ఒంటరిగా నిలబడగా, ఒంటిగా బెర్తుమీద కూలబడ్డాడు. పెళ్ళాన్నీ పిల్లల్నీ తల్చుకున్నాడు. ఈ పాపం బిగించిన నామాల్లో తనే బిగుసుకుపోయినట్టుంది.

రైలు నిముష నిముషానికీ జోరందుకుంటూంది. గర్జనలు పెడుతూంది. ఉండుండి యేదో చిన్న వంతెనవచ్చి ఆకాశం బద్దలవుతున్నట్టు చప్పుడౌతూంది.

తను మాట తప్పేడు. తనొక్కడేనా! తనలా ఎంతమంది మాట తప్పుతున్నారు. ఈ పెద్ద ఆస్తులున్న పెద్ద మనుషులంతా మాట తప్పకుండానే ఆస్తులు పెంచారా? తనూ అలాగే లక్ష్మీపతిపట్ల మాట తప్పేడు.

రైలు పరుగెడుతూంది. బైట చీకటి. దూరంగా యేవో మినుకు మినుకు దీపాలు కిటికీ అద్దంలోంచి అగుపిస్తున్నాయి. అప్పుడప్పుడు మాయమౌతున్నాయి. ఏమిటో, అద్దం అవతలనుంచి మనిషి కూర్చున్నట్టుంది. ఎంగేమో! అద్దంలోంచి ప్రత్యక్షంగా చూస్తున్నాడు. అద్దానికి నొక్కిన ముక్కు చప్పిడిగా, తల వంకరపోతూ చింపిరి జుత్తు గాలికి కదుల్తూ—మనిషో కాదో. వైకుంఠం ఎవరది అని అరవబోయాడు. భయంచేత మాట పూర్తిగా రాలేదు. వచ్చిన కొద్ది శబ్దం రైలు గోలలో వినపడలేదు. గుండె ధైర్యం చేసి కిటికీ దగ్గిరికి వెళ్ళి కళ్ళప్పగించి చూసేడు. తిరిగి బెర్తుమీద కూలబడ్డాడు. 'మాట తప్పి, మాట తప్పి, మాట తప్పి' రైలు చప్పుడు.

వైకుంఠం నల్లకోలా పడుకుని కళ్ళు మూసుకున్నాడు. రైలు గమనం సాగడం లీలగా తెలుస్తూనే వుంది.

చిరిగిపోయినపంచ, గుమ్ము పట్టిన కాళ్ళు, మాసినగడ్డం, చింపిరిజుత్తు; కళ్ళల్లో కొనప్రాణం వూగిసలాడుతూంది.

'వైకుంఠం! నీకెంత తోస్తే అంతే యియ్యి. ప్రాధేయ పడుతున్నా. మేమంతా మాడిపోతున్నాం పిల్లా పాపా...'

వైకుంఠం మొహం బిగించేడు. మొహంతోబాటు నామాలు కూడా బిగిసేయి లక్ష్మీపతి మొరపెడుతూ వున్నా.

'మాటతప్పి, మాట తప్పి, మాట తప్పి' రైలు పడిపోతూంది గాలిలా.

'లక్ష్మీపతీ! నువ్వు రాకుమరి. ఒక్క చిల్లి కానీ కూడా యివ్వను ఏది నీ దెబ్బో. అధికారం దుర్వినియోగం చేసి ప్రభుత్వం కళ్ళల్లో కారంజల్లి సంపాదించావు.'

'నిజమే. ఆ లక్షరూపాయిలూ పాపపు మూట. ఆ మూటంతా నువ్వే వొడిగట్టుకుంటావా? ఆ మాటే తెలిసే యిలు సోదా చెయ్యడానికి వచ్చిన అధికార్లకి జడిసి అది నీకిచ్చా. పోనీ, సగం నాకియ్యి. పిల్లలు తిండి లేక అలమటించిపోతున్నారు. నీ పేరు చెప్పుకుంటాం...'

వైకుంఠం చలించలేదు

వాళ్ళిద్దరూ యిరుగు పొరుగు. అన్నదమ్ముల్లా మెలిగేరు. ఇద్దరిదీ ప్రజల్ని దోచుకోడమే వృత్తి. లక్ష్మీపతి లంచాలద్వారా లక్షసుమారార్జించేడు. పై అధికార్లకి తెలిసిపోయింది. హఠాత్తుగా ఇల్లు సోదా చెయ్యడానికి వచ్చేరు. గత్యంతరం లేక బంగారం, వెండి, నగదు అంతా సుమారు లక్ష పెరటి గోడమీంచి వైకుంఠం యింట్లోకి దాటేసేడు. ప్రభుత్వంనుంచి శిక్ష తప్పించుకున్నాడు. తరవాత వెళ్ళి వైకుంఠాన్ని అడిగితే, అతను వైకుంఠంవేపు మొహం తిప్పి నామాలు బిగించేడు.

అది మొదలు పదిరోజులపైగా వైకుంఠం కాళ్ళు పట్టుకుంటూ లక్ష్మీపతి తిరిగేడు. సగం యిమ్మన్నాడు. పావు యిమ్మన్నాడు. అతడి భార్య పోయింది. పిల్లలు చదువు లాగిపోయేయి. ఇల్లు అస్తవ్యస్తంగా వుంది. తనూ పిల్లలూ నకనకలాడుతూ చేత ఫుచ్చుకుని వీధులంట పడ్డారు. వైకుంఠం చలించలేదు. అతనికి చిల్లి కానీ యివ్వలేదు. అప్పటికి సుమారు నెల నుంచి లక్ష్మీపతి జాడ లేదు.

లక్ష్మీపతి చచ్చిపోయి వుంటాడు. ఆకలికి తాళలేక చచ్చిపోయివుంటాడు యే చెట్టు కిందో. అతను చచ్చిపోయే టప్పుడు, ఆకలి పెట్టే ఆర్తనాదం అతడి మొహమ్మీద స్థిరంగా వుండిపోయి వుంటుంది.

రైలు వేగంవల్ల విపరీతంగా వూగుతూంది. పట్టాలు తప్పించుకుని, గతుకుల్లోంచి రాళ్ళమీంచి పరుగెడుతూన్నట్టుంది. చెవుల్లో వొకటే హోరు. గైం గైం, ఘుంయ్ ఘుంయ్, గైం గైం ఘుంయ్ ఘుంయ్...అహాహాహాహా హాహ్ ఉహుహుహుహుహు...హూ త...... ఇహ్హాహ్హా...టెన్ రేసుగుర్రాల వడగళ్ళుపడ్డట్టు. శిలల్లో యేవో కుళ్ళున కూలినట్టు, గాజు పెంకులు ఛెళ్ళున పగిలినట్టు, ప్రతిబింబం యింద్రగుడుల్లో యెవరో 'హో'రని యేడ్చినట్టు, గుర్రు తప్పకుండా పకపక నవ్వినట్టు, ఒక్కసారి శబ్దాలు. మధ్యమధ్య 'వైకుంఠం!' ఎవరిదో కేక. ఉరిమినట్టు గొంతిక. 'వైకుంఠం నన్ను మోసం చేసావా—అహ్హహ్హా...పదిళ్ళయినిన్ను ఉపేక్షించానా... నీ వల్లనుండేల్లో నిద్రపోతే — హో హో...నిన్ను సర్వనాశనంచేస్తా — నేను బ్రహ్మరాక్షసిని— నీకిక నుంచి పరుగెడుతూన్నా రైల్లోంచి బైటికి గెంటేస్తా — జాగ్రత్త...' పిడుగు జారి పెంకులన్నీ మీద పడి పోయినట్టయింది వైకుంఠానికి. అతనికి జ్వరం వచ్చింది. లేవాడు.

రైలు వెళిపోతూంది. తను వున్న పెట్టె గొంగళి అయిపోయింది! చీకటి సముద్రంలో, సముద్రంలో తుఫానులో కొట్టుకుపోతూంది. కొలాయి గదిలోకి వెళ్ళవలసి వచ్చింది. వణుకుతూ గడియతీసి కూలబడ్డాడు. లేస్తుంటే యెదురుగుండా అద్దంలో మొహం. మాసినగడ్డం చింపిరి జుత్తు. చప్పిడముక్కు అగ్నిగుండాల్లాంటి కళ్ళు— లక్ష్మీపతి! వైకుంఠం కూలబడిలేచాడు. తిరిగి అద్దంలో స్పష్టంగా అదే మొహం 'నీమాటు కోసు పట్టుకుపోతున్నా—' అద్దంలో లక్ష్మీపతి అన్నాడు. వైకుంఠం గబగబ బైట కొచ్చాడు తలుపు తోసుకుంటూ. అడిగో పిశాచమైన లక్ష్మీపతి కిటికీలోంచి పెట్టె పట్టుకు పోతున్నాడు—పట్టుకో—పట్టుకో— వైకుంఠం బైటికి వురకేశాడు అంతే!

రైలు ఆగిపోయింది. పక్క పెట్టెలో వాళ్ళందరూ గొలుసు లాగేరు. గార్డు వచ్చేడు. జనం గుంపు కూడేరు.

మూడురోజులు పోయేకా ఆస్పత్రిలో వైకుంఠానికి తెలివి వచ్చింది. వైకుంఠం చావలేదు. బాగా దెబ్బలు తగిలేయి. రెండు కాళ్ళూ విరిగిపోయేయి. ఆ ద్రవ్యం తన మూట కోసం పట్టుకుపోతూంటే దాన్ని ఆగించడంలో క్రింద పడిపోయేనన్నాడు. ద్రవ్యం యేలావుందంటే చెప్పలేడు.

వైకుంఠం ఆస్పత్రి మంచం మీంచి యింట్లో మంచంమీదపడ్డాడు. భూతవైద్యం చేయించుకున్నాడు. వ్యాపారం కొడుక్కి వప్పజెప్పి భోజనం దగ్గరనుంచి అన్నీ మంచంమీదే చేస్తున్నాడు.

సంవత్సరం తిరిగింది. ఒకనాడు వైకుంఠాన్ని చూడ్డానికి వచ్చాడు లక్ష్మీపతి. మాసినగడ్డంతో, చిప్పవెవసలతో, కళ్ళల్లో ఆకలిభావంతో చెయ్యిజాపి అడిగాడు యేం తోస్తే అదే యిమ్మని. ★


డాక్టర్ డిగ్రీ పొందండి!
ఇంటిలో తీరికగా కూర్చుని వుండే వ్యారు, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజీ ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్ వ్రాయండి.
ndian Homoeo-opathic College,
(AWM) Jullundur City.

FREE
అమూల్యమగు మీ జీవితము సౌఖ్యవంతముగా నుండుటకు గాను, రాజవైద్యుల సలహాలు వుచితముగా చెప్పబడును. వయస్సు, రోగసూచనలు చెప్పవలయును.
Contact:
MADAN MANJARI PHARMACY,
JAMNAGAR (SAURASHTRA)
బొంబాయి ఏజెంటు:
Honesty, Tea Depot, opp. Plaza cinema, Dadar, Bombay.